





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 11 ఆగస్టు 2025 పేజీలు 8


# ఉప్పల్‌లో జన ఔషధి గిడ్డంగి ప్రారంభం



## చవక మందులు ప్రతి ఒక్కరి హక్కు : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు,10):** ప్రతి భారతీయ పౌరుడికి ఆదాయం ఎంతైనా సరే ం చవక, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రధాన్ మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన ముఖ్య లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.
ఆదివారం ఉప్పల్‌లో పీఎంబీఐ-లార్వెన్ జనఔషధి డిస్ట్రిబ్యూషన్ అండ్ మార్కెటింగ్ గిడ్డంగి ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, లార్వెన్ ఫార్మా అండ్ సర్జికల్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, “దేశ వ్యాప్తంగా ఉన్న జనఔషధి కేంద్రాల ద్వారా లక్షలాది కుటుంబాలు ఖరీదైన చికిత్స భారాన్ని దాటవేసి, ఆరోగ్య ఖర్చుల్లో మిగతా 2లో



## బుర్హాన్ ఖాన్ చెరువులో బండరాళ్లతో అడ్డుకట్ట

▶▶ చెరువు తూమ్ నుంచి బాలాపూర్ పెద్ద చెరువుకు నీరు సాఫీగా వెళ్లేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):భారీ వర్షాల కారణంగా బుర్హాన్ ఖాన్ చెరువు నిండి వెనుక తుమ్ నుంచి బాలాపూర్ పెద్ద చెరువుకు వెళుతున్న నీటిని కొందరు సిమెంట్ దిమ్మలు వేసి అడ్డుకుంటున్నారు. మిగతా 2లో

## ప్రభుత్వాలు మారినా దళిత రైతుల తలరాతలు మారలేదు

- అసైన్డ్ భూములకు కాంగ్రెస్ సర్కార్ పట్టాలు ఇవ్వాలి - తెలంగాణ రాష్ట్రంలో దళిత రైతుల అరిగోస - బోడుప్పల్లో 338వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల సమర్పణ
- ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలి దళిత రైతుల విజ్ఞప్తి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

2 లో



వాగులు వస్తే... రెండు గ్రామాలకు...

# మూడు దిక్కులా వరద నీరే...



ఉమ్మెంత్యాల-లాలాపేట్ గ్రామాల మధ్యన పారుతున్న వాగు.

▶▶ దశాబ్దాల నుంచి ప్రజలకు తప్పని తిప్పలు

▶▶ వర్షం కురిసి వాగులు వస్తే రాకపోకలు బంద్

▶▶ వరద ఉధృతి పెరిగితే పక్క గ్రామాల్లో తలదాచుకోవాల్సిందే

▶▶ మంజూరు కాని వంతెన నిర్మాణాలు

కొందుర్గు, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):
వర్షాకాలం వచ్చిందంటే ... కొందుర్గు మండల పరిధిలోని లాలాపేట్, జిల్లేడ్-చౌదరిగూడ మండల పరిధిలోని లచ్చంపేట్ గ్రామాల ప్రజలకు వణుకే... ఈ రెండు గ్రామాలకు ముచ్చటగా మూడు వైపులా వాగులు పొంగి ఇతర గ్రామాలతో సంబంధాలు తెగిపోతాయి... దశాబ్దాల నుంచి ఇదే తంతు...వివరాల్లోకి వెళితే... జిల్లేడ్-చౌదిరిగూడ మండల పరిధిలోని లచ్చంపేట్ గ్రామానికి లాల్‌పహడ్ నుంచి తుమ్మలపల్లి మీదుగా వెళ్లాలి. తుమ్మలపల్లి, లచ్చంపేట్ గ్రామాల మధ్యన ఒక వాగు వస్తుంది. ప్రస్తుత వర్షాకాలంలో ఆ వాగులోకి వర్షపు నీరు చేరుతుండడంతో ఉధృతి ఎక్కువ అవుతుంది. దీంతో తుమ్మలపల్లి నుంచి లచ్చంపేట్‌కు వెళ్లె పరిస్థితి ఉండదు. మిగతా 2లో

వాగులు వస్తే... రెండు గ్రామాలకు...

# మూడు దిక్కులా వరద నీరే...



**మొదటిపేజీ తరువాయి...** వాగు వస్తే లచ్చంపేట్ గ్రామస్తులు తుమ్మలపల్లిలోనే జాగారం చేయాల్సిన పరిస్థితి వస్తుంది. తుమ్మలపల్లిలోనే తెలిసిన వారి ఇండ్లల్లోనే ఆ రాత్రికి తలదాచుకోవాల్సి వస్తుంది. లచ్చంపేట్ గ్రామానికి మరో వైపు నుంచి రావాలంటే లాలాపేట్ మీదుగా రావాలి. కానీ లచ్చంపేట్, లాలాపేట్ మధ్యలో మరో వాగు వస్తుంది. దీంతో లాలాపేట్ నుంచి కూడా లచ్చంపేట్‌కు రావడానికి వీలు ఉండదు. వాగులో వరద నీటి ఉధృతి తగ్గే వరకు లచ్చంపేట్ గ్రామస్తులు ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి ఉండదు.

లాలాపేట్‌కు మరోదారి లేదు.

కొందుర్గు మండల పరిధిలోని లాలాపేట్‌కు వెళ్లాలంటే ఉమ్మెంత్యాల మీదుగా వెళ్లాలి. కానీ ఉమ్మెంత్యాల, లాలాపేట్ మధ్యలో ఉన్న వాగు వస్తే, లాలాపేట్ గ్రామస్తులకు ఇతర గ్రామాలతో సంబంధాలు తెగిపోతాయి. లాలాపేట్ వరకు వెళ్ళాల్సిన ఆర్టీసీ బస్సు ఉమ్మెంత్యాల వరకే వెళ్తుంది. అక్కడి నుంచి లాలాపేట్‌కు వెళ్లేందుకు వీలు ఉండదు. దీంతో ఉమ్మెంత్యాల, లాలాపేట్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. మరో వైపు నుంచి లాలాపేట్‌కు రావాలంటే లాల్‌పహాడ్ మీదుగా తుమ్మలపల్లి, లచ్చంపేట్ గ్రామాల నుంచి రావాలి. కానీ తుమ్మలపల్లి, లచ్చంపేట్ గ్రామాల మధ్యన ఉన్న మరో వాగును దాటాల్సి ఉంటుంది. ఆ వాగు ఉధృతి పెరిగితే, తుమ్మలపల్లి, లచ్చంపేట్, లాలాపేట్ గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోతాయి. మూడో వైపు నుంచి లాలాపేట్‌కు రావాలంటే చింతలపల్లి నుంచి రావాల్సి ఉంటుంది. చింతలపల్లి నుంచి లాలాపేట్‌కు రావాలంటే కూడా ఉమ్మెంత్యాల, లాలాపేట్‌ల మధ్యన వచ్చే వాగే అడ్డంకిగా ఉంటుంది. దీంతో లాలాపేట్‌కు మూడు వైపులా వాగులు ఉండడంతో వర్షాకాలంలో ఆ గ్రామంలోని ప్రజలకు ఇతర గ్రామాలతో రాకపోకలు బంద్ అయ్యి, సంబంధాలు తెగిపోతాయి. చివరిదైన నాలుగో వైపు నుంచి లాలాపేట్‌కు రావాలంటే నిజాంపేట్ మేడిపల్లి నుంచి రావాలి. కానీ అక్కడి నుంచి సరియైన రహదారి సౌకర్యం లేకపోవడంతో లాలాపేట్‌కు రావడానికి వీలు కుదురదు. స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఇదే పరిస్థితి ఉందని, స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా, పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని, లాలాపేట్ గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ వాగులపై వంతెనలు నిర్మించాలని ఇటు అధికారులకు, అటు ప్రజా ప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా, ఫలితం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని రెండు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాయంలో నైనా, తమ గ్రామాలకు వంతెనలు నిర్మించి, వర్షాకాలంలో తమ ఇబ్బందులను తీర్చాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### వంతెన మంజూరు చేయాలి


జి మధుసూదన్‌రెడ్డి, లాలాపేట్.



వర్షాకాలంలో మా గ్రామానికి మూడు వైపులా వాగులు వస్తాయి. ఉమ్మెంత్యాల, లాలాపేట్ మధ్యన ఉన్న వాగుపై నిర్మించేందుకు వంతెన మంజూరు చేయాలి.వర్షాకాలంలో వాగు వస్తే మా గ్రామానికి ఇతర గ్రామాలకు నుంచి రాకపోకలు బంద్ అవుతాయి. అందువల్ల వంతెన నిర్మాణం చేస్తే, మాకు ఇబ్బందులు తప్పుతాయి.

# ఉప్పల్‌లో జన ఔషధి గిడ్డంగి ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి...** కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నాయి. ఈ ఉప్పల్ గిడ్డంగి తెలంగాణ జనఔషధి సరఫరా శ్రేణికి వెన్నెముకగా నిలుస్తుంది. సుమారు 3,000 రకాల అవసరమైన ఔషధాలు, శస్త్రచికిత్సా పరికరాలను నిల్వ చేసే సామర్థ్యంతో ఈ సదుపాయం రాష్ట్రంలోని దూర ప్రాంతాలకూ వేగంగా, సమర్థవంతంగా చేరుతుంది" అన్నారు. లార్వెన్ గ్రూప్ ఈ మహోన్నత బాధ్యతను స్వీకరించడాన్ని అభినందించిన గవర్నర్, "బంగారం, వెండి కంటే ఆరోగ్యం నిజమైన సంపద" అని మహాత్మా గాంధీ, **"మంచి ఆరోగ్యం లేకుండా మనసు వికసించదు" అని డా. బి.ఆర్. అంబేద్కర్,** "ఆరోగ్యవంతమైన పౌరులే ఆరోగ్యవంతమైన దేశానికి పునాది" అని డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం వ్యాఖ్యలను ప్రస్తావించారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ భాగస్వాముల కలిసికట్టుగా పనిచేస్తే ఎంతటి ఫలితాలు సాధించవచ్చో ఈ ప్రాజెక్ట్ నిరూపిస్తుందని గవర్నర్ చెప్పారు. ఇది ఉద్యోగాలను సృష్టించడం మాత్రమే కాకుండా చిన్న వ్యాపారవేత్తలకు



అవకాశాలు ఇస్తుందని, జనరిక్ ఔషధాల నాణ్యతపై ప్రజల్లో నమ్మకం పెంచుతుందని పేర్కొన్నారు. "చవకైన ఔషధం విలాసం కాదు ు మౌలిక హక్కు" అని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ విజయానికి పీఎంబీఐ, భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, లార్వెన్ గ్రూప్, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

రైతు బీమా దరఖాస్తుకు

## 13 వరకు అవకాశం ఏవో పెద్దిశ్రీనివాస్ గౌడ్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు10) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకం లో భాగంగా పట్టదారు పాసు పుస్తకాలు ఈనెల 5వ తేదీ వరకు పొందిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల13 తేదీ వరకు ప్రభుత్వం చివరిఅవకాశం కల్పించిందని. ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదార్ పాసు పుస్తకం, నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ పత్రాలు జతచేసి, దరఖాస్తును పట్టణంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో,ఏ ఈ ఓ కు అందజేయాలని ఆయన సూచించారు. భూభారతి లో డిజిటల్ సంతకం అయిన రైతులు తమ యొక్క క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పెద్దిశ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రైతు బీమా పథకం కింద తెలంగాణ ప్రభుత్వం రైతులకు ప్రీమియం ఉచితంగా చెల్లిస్తుందని, ఒఎఆ సంస్థ ద్వారా రైతులు ఏ కారణం చేతనైన,మరణించిన, లేక సహజ మరణం చెందిన వారి కుటుంబానికి, రూ. 5 లక్షల పరిహారం ప్రభుత్వం అందజేస్తుందని ఆయన చెప్పారు. ఈ పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తు ఉందని వివరించారు, 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు బీమాకు అర్హులు అని, 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 లో జన్మించిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకో వాడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన వివరించారు. అదేవిధంగా ఇంతకుముందు భీమా చేయించుకున్న రైతులు, ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా, లేదా, నామినీ పేరు మార్పులనుకున్న రైతులు, మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని రజలను పట్టణంలోని రైతు వేదిక, లేదా స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తులు అందజేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం కల్పించి ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బుర్హాన్ ఖాన్ చెరువులో బండరాళ్లతో అడ్డుకట్ట

**మొదటిపేజీ తరువాయి...** చెరువు నిండటంతో ఉస్మాన్ నగర్ కాలనీ ముంపునకు గురవుతుంది. వర్షపు నీరు రావడంతో కొందరు ఇండ్లు ఖాళీ చేసి వెళ్లి పోతున్నారు.గతంలో కాలనీ ముంపుకు గురి కావడంతో కోటి రూపాయలతో తూము ద్వారా వెంకటాపూర్ కాలనీ నుంచి బాలాపూర్ పెద్ద చెరువులోకి కాలువ ద్వారా నీరుపోవడానికి పైప్ లైన్ వేశారు. ఉస్మాన్ నగర్ లో నీటి ప్రభావం తగ్గి కొంత కాలనీవాసులకు ఉపశమగలుగుతుంది. ఈ క్రమంలో కొత్తపేట్ నుంచి బాలాపూర్ పోలీస్ స్టేషన్కెళ్లే మార్గంలో,సాలె బామ్ బావి సమీపం నుంచి కాలువ ద్వారా నీరు బాలాపూర్ పెద్ద చెరువులోకి ప్రవహిస్తుంది. ఓ ప్లాట్ మధ్యలో నుంచి సాఫీగా వెళుతున్నది. ఆ ప్లాట్ సంబంధించిన వారు ఆ కాలువలో పెద్ద పెద్ద బండరాళ్ళు వేసి నీరు పోకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. కావున ఇరిగేషన్, రెవన్యూ, మున్సిపాలిటీ అధికారులు పరిశీలించి బుర్హాన్ ఖాన్ చెరువు నీరుసాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని మల్లాపూర్ గ్రామం నుంచి బాలాపూర్ పోలీస్ స్టేషన్ మీదుగా వెంకటాపూర్ గ్రామానికి వెళ్లే ప్రజలకు ఆ దారిలో ప్రయాణించలేని పరిస్థితితో పాటు స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుంది. ముందస్తుగా ఆయా శాఖల అధికారులు స్పందించి అక్కడి నుండి నీరు సాఫీగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వాలు మారినా దళిత రైతుల తలరాతలు మారలేదు

**మేడిపల్లి మేజర్ న్యూస్ 10 ఆగస్టు:** రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారిన దళిత రైతుల తలరాతలు మారలేదని, ఈ ప్రజాప్రభుత్వ హాయంలోనైనా అసైన్డ్ భూములకు కాంగ్రెస్ సర్కార్ పట్టాలు ఇవ్వాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 338వ ఆదివారం జ్ఞానమాల సమర్పణ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ తలరాతలు మాత్రం మారడం లేదని,అవసరాలకు అమ్ముకోవడానికి లేకుండా పోతుందని, భవిష్యత్తులో ఉపయోగపడుతుందని భరోసా లేక తరతరాలుగా అసైన్డ్ భూములను నమ్ముకుని బతుకుతున్న తెలంగాణ రాష్ట్ర దళిత రైతుల పరిస్థితి దీనస్థితిలో ఉందని నత్తి మైసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత రైతులకు అసైన్డ్ భూముల పట్టాలు ఇవ్వాలని,కాంగ్రెస్ సర్కార్ పై నమ్మకం ఉందని నత్తి మైసయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,దొంతి రమేష్ ముదిరాజ్,రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య,సవరవు బయన్న,బంధారావు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తాం..

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు
- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):** ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని,చేపట్టిన అభివృద్ధిప నులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పల్లెలో ఎండగడుతూ బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి ఆంజిలయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, బిజెపి చౌడపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, సీనియర్ నాయకులు సందని బిచ్చయ్య, బందయ్య, బీజేపీ ప్రధాన కార్యదర్శులు చెంచు హనుమంతు, పోమాల నరేష్, పెరుమల వెంకటేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు కె.మహేష్, బీజేపీ ఉపాధ్యాక్షులు కొండా అంజి, బీజేపీ నాయకులు రాజశేఖర్, గాదె మల్లేష్, శ్రీశైలం, శివ కుమార్, సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట రెడ్డి భవనం కొత్త కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా రామిడి ప్రభాకర్ రెడ్డి
- ఐక్యత పునరుద్ధరణకు నూతన ప్రమాణం



నూతన కార్యవర్గ సభ్యులతో అధ్యక్షుడు..

**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు,10):** కీసర గుట్టలోని రెడ్డి భవనం కొత్త కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహంగా, సౌహార్దపూర్వకంగా జరిగాయి. సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో క్రింది పదవులకు నూతన ప్రతినిధులను ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: రామిడి ప్రభాకర్ రెడ్డి (కీసర)

ఉపాధ్యక్షులు:

1. మాదిరెడ్డి నరేందర్ రెడ్డి (దమ్మాయిగూడ)
2. గుర్రం కృష్ణారెడ్డి (కీసర)
3. జలాల్పురం సుధాకర్ రెడ్డి (కీసర)

ప్రధాన కార్యదర్శి: నల్ల మధుసూధన్ రెడ్డి (కీసర)

సంయుక్త కార్యదర్శి: ఎడ్ల సురేందర్ రెడ్డి (హెచ్.బి. కాలనీ)

కోశాధికారి: నూకలగూడెం సత్తిరెడ్డి (కీసర)

సహ కోశాధికారి: ఉప్పరపల్లి వెంకటేశ్వర రెడ్డి (బండ్లగూడ)

కార్యవర్గ సభ్యులు:

1. కందాడి భూపాల్ రెడ్డి (దాయర)
2. కందాడి నర్సింహ రెడ్డి (కీసర)
3. గుర్రం వరకాంత్ రెడ్డి (కీసర)
4. నల్ల వెంకట్ రెడ్డి (కీసర)
5. చింతల కృష్ణారెడ్డి (కీసర)
6. పన్నాల బాల్ రెడ్డి (చిన్న, కీసర)
7. గుర్రం బాపు రెడ్డి (కీసర)
8. కందాడి సత్తిరెడ్డి (మాజీ అధ్యక్షులు, దాయర)



రెడ్డి సంఘం భవన నూతన అధ్యక్షుడిగా రామిడి ప్రభాకర్ రెడ్డి

ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు పదవీ స్వీకారం చేసి, సంఘ అభివృద్ధి, ఐక్యత కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.నూతన అధ్యక్షుడు, పిఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "రెడ్డి సంఘ బలపాటుకు, సోదరభావం పెంపొందించడానికి, సమాజానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతాం" అన్నారు.రెడ్డి సంఘం పెద్దలు,సభ్యులు మాట్లాడుతూ,... "కార్యవర్గం సక్రమంగా పనిచేస్తేనే ఐక్యత, అభివృద్ధి సాధ్యమవుతుంది" అని శుభాకాంక్షలు తెలిపారు.

# హిందువులు ఐకమత్యం కావాలి

## ప్రముఖ శ్రీ హనుమాన్ చాలీసా కథావాచాక్ అడిగే కార్తీక్





**పెద్దెముల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):** ధర్మరక్షణ కోసం హిందువులు ఐకమత్యంగా ఉండాలని ఐక్యమత్యం కావాల్సిన అవసరం ఎంత ఉందని ప్రముఖ హనుమాన్ చాలీసా కథ అడిగే కార్తీక్ అన్నారు. ఆదివారం పెద్దమ్మ మండల కేంద్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందూ వాహిని కార్యకర్తల ఆధ్వర్యంలో గత 24 వారాల నుండి హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహణలో బాగంగా 25వ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కథావాచక్ ముఖ్యవక్తగా హాజరైనారు. ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని దీంతో జ్ఞాపకశక్తి ధైర్యం సంతోషం భక్తి భావం పెంపొందుతుందని అన్నారు. రామాయణం లోని ప్రధాన ఘట్టాలను విశ్వహిందూ పరిషత్ సీనియర్ నాయకులు భాస్కర్, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హనుమాన్ చాలీసా కథల రూపంలో వినిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందూ వాహిని కార్యకర్తలతో పాటు గ్రామస్తులు చిన్నారులు భారీగా పాల్గొన్నారు.



# పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని


- నూతన వధు వరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే.
- పలువురు నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే.



పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని.

**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 10)** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డీ ఆదివారం నాడు వికారాబాద్ జిల్లాలోని తాండూరు, వికారాబాద్, పరిగి,పట్టణాల్లో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయన పలు కార్యారామాలల్లో పాల్గొంటూ బిజీబి జీగా గడిపారు.తాండూరు టౌన్ లోని తులసీ గార్డెన్, వినాయక,భవాని, తదితర చోట్ల జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాదించారు.అలాగే వికారాబాద్,పరిగి,పట్టణాల్లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమలల్లో ఉమ్మడి రంగారెడ్డీ జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్,యాలల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డీ,తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ నర్సి రెడ్డీ,నేతలు నర్సిములు, బంటు వేణుగోపా ల్, అబ్దుల్ రాహుఫ్,భీమయ్య, బాతుల వెంకట్, మైపాల్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అయినాపూర్ గ్రామ ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్



**దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 10):** దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన బైకని లక్ష్మి, శ్రీశైలం కుమార్తె లావణ్య వివాహం కోస్గి మండలం సర్జకన్ పేట్ గ్రామంలో జరిగింది. ఈ వివాహానికి అయినాపూర్ గ్రామ ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, రవికుమార్ గౌడ్, గుడ్ల రాములు, బోయిని రాఘవేందర్, గొల్ల ఆనంద్, కుమ్మరి దస్తయ్య, చాకలి అంజిలయ్య, చాకలి సాయిలు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు నమోదు చేసుకోవాలి

- దోమమండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):** తెలంగాణ ప్రభుత్వంరైతు బీమా పథకం ఎనిమిదవ పాలసీ ఆగస్టు 8 నుంచి 2025 ప్రారంభం అవుతుందని దీని కోసం మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు తెలిపారు. రెన్యువల్, కొత్తగా నమోదు చేసుకున్న రైతులు భూభారతి పోర్టల్ నుంచి 5 జూన్ 2025 నాటికి డిజిటల్ సంతకం చేయబడిన పట్టాదారుల డేటా కొత్తగా అర్హత కలిగిన రైతులు నమోదు పరిగణించ పడుతుందని 18 నుంచి 59 ఏండ్ల వయసుగల రైతులు ఆగస్టు 14,1966 నుంచి ఆగస్టు 2007 మధ్యన జన్మించి ఉండాలని రైతు బీమా లో మార్పులు చేయదలచిన వారు ఆగస్టు 12 లోగా అప్లికేషన్ ఏఈఓ లకు అందించవలసి ఉంటుంది అని కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన వారు ఆగస్టు 13 అప్లికేషన్ తీసుకున్న నాటికి చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతు బీమాకు పట్టాదారు పాసు పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, ఎన్ రోల్ మెంట్ ఫామ్ నింపి దోమ మండల వివిధ క్లస్టర్ల ఏ ఈ ఓ లకు రైతు వేదికల్లో సమర్పించాలని దోమ మండలం వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో ఘనంగా బికెఆర్ పుట్టినరోజు వేడుకలు

▶▶ నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చి బికెఆర్ పట్ల అభిమానం చాటుకున్న కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు

▶▶ వివరాలు వెల్లడించిన విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డిలు



భట్టు కిషన్‌రెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



బికెఆర్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న విజయడైరీ చైర్మన్, మాజీ కోఆప్షన్ సభ్యులు



ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10): మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు పుట్టినరోజు వేడుకలను ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డిలు తెలిపారు. హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మండలంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బికెఆర్‌ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారని వారు వివరించారు. ఈ సందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాలతో సత్కరించి పుట్టినరోజు కేక్‌ను కట్‌చేయించారని, అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో తమతో పాటు కలకొండ మాజీ సర్పంచ్ , మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గౌర్రె రవీందర్‌రెడ్డి, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, హరిలాల్‌నాయక్, ఎల్.ఎన్.రెడ్డి, గుండె వెంకటయ్యగౌడ్, నేనావత్ రవినాయక్, మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డిలతో పాటు టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నట్లు సాయిరెడ్డి, జోజిరెడ్డిలు వివరించారు.

# భవన నిర్మాణ కార్మికులు హక్కులు సాధించుకోవాలి

★భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 10): భవన నిర్మాణ కార్మికులు తమ హక్కులు సాధించుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో భనికాస రెండవ మహసభలు మండల సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల మహసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసమావేశంలో పాల్గొన్న రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ భనికాస సంక్షేమ బోర్డు వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పాటు అయిందని అన్నారు. బోర్డు నిధులు ఇతర ప్రయోజనాల కోసం ప్రభుత్వం వాడుతున్నారని, పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ కార్మికులు పొందాలని సూచించారు. కార్మికులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు శ్రీరాములు, బండి సత్తయ్య, కొమురయ్య, లక్ష్మయ్య, రవి, సత్యనారాయణ, సాకలి రాజు,గిరి, శేఖర్, యాదయ్య, కృష్ణ, చిన్నయ్య,సురేష్, ఎం.సురేష్, నర్సింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

★ మండల వ్యవసాయ అధికారి ఎ శ్రీలత



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 10) : రైతు భీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ శ్రీలత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 05 జూన్ 2025 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారు పాస్ బుక్‌లు వచ్చిన రైతులు అర్హులని తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న అర్హులైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, నామినీ ఆధార్ కార్డు, జిరాక్స్‌లతో పాటు రైతు భీమా ఎన్‌రోల్‌మెంట్ ఫారంలను నేడు మంచాల రైతు వేదికలో ఏఈవోలకు అందజేయాలని సూచించారు. నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ భీమా వర్తిస్తుందని చెప్పారు.

## ఘనంగా నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు...



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 10): మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మణికొండ మున్సిపల్ లోని ఎలువురు నాయకులు కేక్ కట్‌చేసి శాలువాతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ అసోసియేషన్ నాయకులు, మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభీమా దరఖాస్తుకు ఈనెల 13 తుది గడువు

– మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10): రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతుభీమా పొందడానికి కొత్తగా పట్టాదారు పాసబుక్కులు పొంది గతంలో దరకాస్తు చేసుకొని రైతులంతా ఈనెల 13లోపు దరకాస్తు చేసుకోవాలని మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి కోరారు. అదేవిధంగా గతంలో రైతుభీమా చేయించుకున్న రైతులు తమ వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే ఈనెల 12లోపు మండల వ్యవ సాయ శాఖ కార్యాలయంలో లేదా సంబంధిత వ్యవసాయ క్లస్టర్ ఏఇఓలకు దరకాస్తులు అంద జేసి సరిచేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు రైతుభీమాకు దరకాస్తు తుది గడువు వివరాలను ఆదివారం ఏఓ అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

# కొందుర్గు న్యూ మాంక్స్ కుంగ్‌ఫూ విద్యార్థుల ప్రతిభ




కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు10): జనగాం జిల్లా కేంద్రంలో న్యూ స్టార్ చైనీస్ కుంగ్ పూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ జాతీయ స్థాయి కుంగ్ పూ, కరాటే టోర్నమెంట్‌లో కొందుర్గు న్యూ మాంక్స్ కుంగ్ పూ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు మాస్టర్ జిల్లెల్ల రమేష్ ఆదివారం తెలిపారు. 14సంవత్సరాల అమ్మాయిల కాటాస్ విభాగంలో మడియా బంగారు పతకం, 10 సంవత్సరాల విభాగంలో ఐశ బంగారు పతకం, 8 సంవత్సరాల విభాగంలో వేధాంశ బంగారు పతకం సాధించినట్లు రమేష్ తెలిపారు. అలాగే అబ్బాయిల 12 సంవత్సరాల కటాస్ విభాగంలో ఈ హర్షవర్ధన్ గౌడ్ బంగారు పతకం, 10 సంవత్సరాల విభాగంలో కె శ్రీరామ్ సిల్వర్ మెడల్, 10 సంవత్సరాల అబ్బాయిల ఫైరింగ్ విభాగంలో బోయ అభినయ్ బ్రౌన్ మెడల్ సాధించినట్లు మాస్టర్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి సలీం పాషా, కృష్ణకుమార్, రాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయ దేవాలయానికి భూమి పూజ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 10):కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామంలో నూతనంగా రామాంజనేయ దేవాలయ నిర్మాణానికి భూమి నిర్వహించారు. ఈమేరకు చండియాగ ఉపాసకులు రేవల్లి రాజు శర్మ ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు మాజీ జడ్జీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పాల్గొని భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఉపసర్పంచ్‌లు గౌరిగె రాజు, రామ్‌రెడ్డి, అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



కందుకూరు, మేజర్‌న్యూస్( ఆగస్టు 10): శ్రావణమాసంలో నిర్వహించే గ్రామదేవతలు పోచమ్మ, మైసమ్మ,ఈదమ్మ భోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని నేదునూరు, కందుకూరు ఎక్స్ రోడ్, లేమూరు, బేగంపేట్ పలు గ్రామాలలో భోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.డప్పు చప్పుళ్లతో శివసత్తుల పూనకాల మధ్య మహిళలు భక్తి శ్రద్ధలతో భోనాలు నెత్తిన పెట్టుకుని అమ్మవారి దేవాలయానికి తరలివెళ్లి భోనం నైవేద్యం సమర్పించారు.నేదునూరులో మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి భోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. ఉత్సవాలలో నాయకులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

# వినాయక చవితికి మట్టి విగ్రహాలకు పూజలు చేద్దాం

● తాండూర్ కాగ్నా నదికి జీవం పోదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

● కుల వృత్తులను ప్రోత్సహిద్దాం వారికి తోడుగా నిలుదాం.

● బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ కందుకూరి.



మట్టి విగ్రహాలను చూస్తున్న దృశ్యం.

**తాండూరు మేజర్ న్యూస్(ఆగస్ట్ 10):** ప్రతి ఇంట్లో,అలాగే తాండూర్‌లోని వినాయక మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించలి అని కుమ్మరి కుల అభ్యున్నతికి,అలాగే తాండూర్ ప్రజలకు తాగునీటి వనరుల కాగ్నా నదీ కాలుష్యం నివారణకు తోడ్పడుతుంది అని బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ కందుకూరి అన్నారు.ఆదివారం నాడు తాండూరు మండలం దస్తగిరిపేట గ్రామం సందర్శించి,ఎన్నో ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న కుమ్మరి శంకర్ కుటుంబాన్ని కలుసుకున్నారు.ఈ సందర్భంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ,"మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా ఈ వృత్తిపైన ఆధారపడే ప్రజలకు ఉపాధి లభిస్తుంది.కుమ్మరి కులానికి మేలు జరుగుతుంది. కాగ్నా నది కాలుష్యం తగ్గుతుంది. అంతేకాక, ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాల కంటే తక్కువ ఖర్చుతో లభిస్తాయి అని తెలిపారు.
శంకర్ కుటుంబం సహా తాండూర్ పరిసర ప్రాంతాల్లోని అనేక మంది కుమ్మరి కుటుంబాలు 8 అంగుళాల నుండి 5 అడుగుల వరకు వివిధ పరిమాణాలలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. కొనుగోలు చేయదలచిన వారు నేరుగా శంకర్‌ను 9908876875 సంప్రదించవచ్చు.గత ఒక నెలగా తాండూర్‌లో ప్లాస్టర్ అఫ్ పారిస్ వినాయక విగ్రహాలను ప్రతిష్టించవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని రాజ్‌కుమార్ తెలిపారు. ఈ విషయంపై హిందూ సంఘటన్ తరపున తాండూర్ ఎమ్మెల్యే బయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహా రెడ్డి లను కలిసి మద్దతు కోరినట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకుడు సయ్యద్ షుకూర్,జిల్లా బీసీ నాయకుడు గడ్డం వెంకటేష్, జిల్లా మహిళా నాయకురాలు నర్సమ్మ, బీసీ మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, పెద్దేముల్ యువజన అధ్యక్షుడు నవీన్, బషీరాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ అయ్యా, యువజన అధ్యక్షుడు సిద్ధార్థ్ గౌడ్, బీసీ యువజన నాయకులు రాము ముదిరాజ్, వివేక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



50 శాతం రాయితీ హెల్త్ కార్డు అందజేస్తున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10) :** ఎప్పటికప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడానికి ఈలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్ లో ఆదివారం నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని స్థానిక మాజీ కౌన్సిలర్, టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాదరావు తో కలసి ప్రారంభించారు. ఈ మేరకు మాజీ ఛైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ నీలిమ మెడికల్ కళాశాల ఛైర్మన్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో నీలిమ ఆస్పత్రి ద్వారా మున్సిపాలిటీ లో దాదాపు ఇప్పటి వరకు 108 ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలతో పాటు ఉచిత మందులు సహితం పంపిణీ చేశారని గుర్తు చేశారు. 50 శాతం రాయితీతో ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, అంతే కాకుండా ప్రతి నెల 9వ తేదిన గర్భిణీ స్త్రీలకు 9కార్డు ద్వారా ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ లో నీలిమ మెడికల్ కళాశాల దానికి సంబంధించి ఆస్పత్రి ఏర్పడడం మున్సిపాలిటీ ప్రజలకు ఎంతో ఉపయోగకరం గా నిలిస్తుందని అన్నారు. ఇలాంటి ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది అనిశ్, ఎడ్ల భరత్ రెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి..


## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 10) :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి రైతుల నుంచి మళ్లీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం తెలిపారు.ఇప్పటికే భూములు కలిగి ఉండి బీమాకు దరఖాస్తు చేసుకోలేని రైతులతో పాటు కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతుల నుంచి దరఖాస్తుల ను కోరడం జరుగుతుంద న్నారు. 2025 జూన్ 5 నాటి భూములు కలిగిన రైతులు, 1966 నుంచి 2007 మధ్య జన్మించిన రైతులు రైతు బీమా పథకాని అర్హులని చెప్పారు.దరఖాస్తు కోసం రైతు ఆధార్ కార్డు జిరాక్స్, రైతు భూమి పాసుపుస్తకం జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్సులతో వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈనెల 13వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా గతం లో చేసుకున్న రైతు బీమా దరఖాస్తు ల్లో మార్పులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు.రైతు బీమా లో రైతుల పేర్లు గాని, నామిని పేరు గాని మార్పు చేసుకోవచ్చని, ఇందుకు ఈనెల. 12వ తేది వరకు గడువు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# తాండూరులో జరిగిన శుభకార్యల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డీ

## నూతన వదువరులను ఆశీర్వాదించిన బుయ్యని



**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 10)** తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన పలు శుభకార్యల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత,మరియు ఆర్బిఓఎల్. ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డీ పాల్గొన్నారు. పలువురు నేతలు,తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని తులసీ గార్డెన్, వినాయక,భవాని,పంక్షన్ హల్స్ లల్లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొని ఆయన నూతన వదువరులను ఆశీర్వాదించారు. శ్రీనివాస్ రెడ్డీ వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో

# ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- నానావత్ సురేష్ నాయక్



సమావేశంలో మాట్లాతున్న అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10) :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పోచారం మున్సిపాలిటీ బిజేపి పార్టీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ అన్నారు. రాష్ట్ర పార్టీ సూచన మేరకు మున్సిపాలిటీ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో ఆదివారం కార్యశాల నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున తిరంగార్యాలీ, స్వాతంత్ర్య సమర యోధుల స్థూపాలు, అమర వీరుల స్థూపాలు శుద్ధి చేసి వారికి పూలమాలతో నివాళులు అర్పించటం చేయాలని, ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ చేసి అట్టి జాతీయ జెండాను వారి ఇంటి పైన ఎగురవేసే విధంగా సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కు నాయక్, నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ, ధరావత్ తౌర్య నాయక్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కనక చారి, గిరి, గౌరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కోన మల్లేష్, రేతి వెంకటేష్, కార్యదర్శి గంజి వంశీ కుమార్, బండారు రవి శంకర్, నూతన్ మిశ్రా, కవిత, సోషల్ మీడియా అనిల్ చారి, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, విజయ, నజీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హార్డ్ వేర్ షాప్‌ను ప్రారంభించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజుగుప్త



**ధారూర్,మేజర్ న్యూస్ ఆగస్టు 10):** మండల పరిధిలోని మోమిన్ కుర్దు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సుధాకర్ రెడ్డి పరిగి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన హార్డ్వేర్ షాప్ ప్రారంభోత్సవానికి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజుగుప్త గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హార్డ్వేర్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సొంతంగా ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు.

# చౌదరి గూడెం ఆర్యసమాజం ఆధ్వర్యంలో యుజుర్వేద పారాయణ మహాయజ్ఞం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:10): మండల కేంద్రము లోని ఆర్యసమాజం లో ఆదివారం నాడు యుజుర్వేద పారాయణం ప్రారంభం అయిందని మచ్చ సుధాకర్ రావు ప్రధా న్ తెలిపారు. ఈ కార్యక్రమం ఈ రోజు నుండి మంగళవారం వరకు యూజుర్వేద పారాయణ యజ్ఞం జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శ్రావణ మాసం లో ఈ మూడు రోజుల కార్యక్రమం ప్రారంభమైనట్లు ప్రదాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ బ్రాహ్మలు శ్రీ అరవింద్ శాస్త్రి. వాసుధశస్త్రి, 46. సంవత్సరాల నుండి ఈ కార్యక్రమము నడిపించు చున్నారని ఆయన తెలిపారు. ఈ రోజు 5. జంటలతో యజ్ఞం లో పాల్గొన్నారు. అనంతరం సస్సంగం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదా న్ మచ్చ సుధాకర్ రావు, గౌరవ అధ్యక్షులు కోనేరు నర్సింగ్ రావు మంత్రి కోనేరు శ్రీనివాస్ గంగా బస్వరా జ్, బాల బ్రహ్మ చారి, సంకోజి శ్రీనివాస్, పూర్రా చిన్నయ్య, వర్కల శివరాజ్, నల్లబగ్గయ్య, మంగలి. రాంచందర్, అరవింద్, మద్దే మేఘనాత్ తదితర భక్త బృందం పాల్గొన్నారు.



# పిలిస్తే పలికే నాయకుడు డీవీఆర్ –ఘనంగా దేవర వెంకట్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 10)ః చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనతో కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. పిలిస్తే పలికే నాయకునిగా పేరు తెచ్చుకున్న ఆయన ఆయురారోగ్యాలతో పది కాలల పాటు ఆనందంగా జీవించేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాదించాలని అభిమానులు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శాలువలు, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మరికొందరు వాట్సాఫ్, ఫేసుబుక్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

దుప్పట్లు, పుస్తకాల పంపిణీ....

చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మైనార్టీ నాయకులు మహ్మద్ ఖదీర్‌పాషా, సయ్యద్ ఫరూక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్(లియఖత్) చేవెళ్లలోని ప్రభుత్వ బాలికల, బాలుర, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాశ్రేయస్సుకై పాటుపడే సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయన ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించి ప్రజలకు సేవలందించేలా భగవంతుడు శక్తి ప్రసాదించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్త, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, మల్లేష్, జంగనోళ్ల హరికృష్ణ, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు దేవర కృష్ణారెడ్డి, మద్దెల చింటు, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జెల యాదగిరి, కాసుల సురేష్, పంచాయతీ సిబ్బంది యాదయ్య, నరేందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా పుంజారి శివశంకర్ 96వ జయంతి వేడుకలు

**- బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్**




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:10): జిల్లేడు– చౌదరి గూడెం మండల కేంద్రము లో ఆదివారం నాడు పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అమే మాట్లాడుతూ. శివశంకర్ భారత రాజకీయాలలో ఒక వినూత్న రాజకీయ నాయకులు గా బి సి, ఎస్సీ, ఎస్టీ కుల సామాజిక వర్గాల కు న్యాయం చేయాలని పట్టు దలతో ఎంతొ కృషి చేసిన మహ నియులని అమే తెలిపారు. ఆయన సామాజిక వర్గాల కు న్యాయం చేయాలని న్యాయ్యవస్థలో సమానత్వాన్ని ప్రచారం జనబారత సేవకు నియమించిన నాయకులు, అంతేకాకుండా బి సి ల ఎనలేని కృషి చేశారని ఆమె తెలిపారు. 1980 లో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉండి బి సి ఎస్టీ ఎస్సీ, మైనారిటీ లకు ఉద్యోగాల్లో, విద్యలో రిజర్వేషన్ల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రిజర్వేషన్లు కల్పించా రని అమే తెలిపారు. 1981 లో న్యాయ్యవస్థపై న్యాయ మూర్తుల తో ప్రసంగిస్తూ, ఉన్నత న్యాయస్థా నాలలో పై కులాల ఆధిపత్యం ఉందని బి సి ఎస్సీ ఎస్టీ లకు ఎక్కువశాతం కల్పించారని అమే తెలిపారు. పార్లమెంటులో గళమేత రని అమేతెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి సి సేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌డిఎఫ్, సిడిపి నిధులను విడుదల చేయండి

**- చౌదరి గూడెం మండల మాజీ ఎం పి టి సి రాములు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:10): రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే గత బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో వేసిన సి సి రోడ్డు లు, డ్రైనేజీ వర్కులకు ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చోరువ తీసుకొని పాత పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పద్మా రం మాజీ ఎం పి టి సి రాములు కోరారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతప్రబుత్వా ఆదేశాల మేరకు మా బోటిచిన్న కార్యకర్తల గత ప్రభుత్వం మోసం చేసిందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. మా పై గత ప్రభుత్వం మి కు మంజూరీ పనులను వెంటనే పనులు పూర్తి చేయాలని అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు పనులు పూర్తి చేశామని ఆయన తెలిపారు. ఆ పనులకు అప్పులు చేసి పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుతం తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఎన్నో ఇబ్బందుల కు గురౌతున్నమని ఆయన అవేదన వ్యక్తం చేశారు. నిన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో వేసిన సి సి రోడ్డు లకు, డ్రైనేజీల బిల్లులు విడుదల చేశారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ నాయకుల మీద కోపం తో మాలాంటి చిన్న కార్యకర్తల పై బ్రమ్మస్త్రం వేయకండి సారు అని ఆయన అన్నారు. ఇప్పటి కైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసు చేసుకొని ఎస్ డి ఎఫ్, సీడిపి, నిధులతో వివిధ పనులు పూర్తి చేసి న వాటికి వెంటనే నిధులు విడుదల చేయాలని మాజీ ఎం పి టి సి రాములు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10) : ండల పరిదిలోని గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన కోల పెద్ద అంజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం మృతి చెందారు. అంజయ్య మృతి విషయం తెలుసుకున్నా స్థానిక కాంగ్రెస్ నాయకులు బాదిత కుటంబాన్ని పరమార్శించి వారి మనో ధైర్యాన్ని చెప్పి అంజయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అందజేసిన 3వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణురెడ్డి, శెట్టి జనిర్ధన్, మట్ట అంజయ్య, శెట్టి రాజశేఖర్, సయ్యద్ జాంగీర్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన వెల్‌జాల్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి నాగులపల్లి ముకుందరావు కుమారుడి వివాహానికి వెల్‌జాల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ధర్మకర్త మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌మూర్తి, మాజీ ఉప సర్పంచ్ నకర్సింలు, అశోక్‌బాబు, చంద్రశేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, శ్రీశైలం, చెన్నయ్య, రవీంద్రచారి, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గోన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**–డీవీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 10)ః రక్తదానం ప్రాణదానంతో సమానమని పర్యావరణ అవార్డు గ్రహీత, సామాజికవేత్త రామకృష్ణారావు అన్నారు. చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు బీర్ల గణేష్, ఉదయ్‌మోహన్‌రెడ్డిలా ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరక్తదాన శిబిరంలో 65మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రక్తదానం మహాధానం అని, అన్నిదానాల కన్న రక్తదానం గొప్పదని తెలిపారు. రక్తహీనతతో చాలా మంది బాధాపడుతున్నారని, ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం దొరకకా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలు దేవుళ్లతో సమానమన్నారు. ఆరోగ్యవంతులు ప్రతి 3నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్త, సోసైటి డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు దేవర కృష్ణారెడ్డి, మద్దెల చింటు, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జెల యాదగిరి, కాసుల సురేష్, పంచాయతీ సిబ్బంది యాదయ్య, నరేందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా సత్యనారాయణ కాలనీలో రాఖీ వేడుకలు


**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ కమిటీ హాల్‌లో రక్షాబంధన్ శుభాకాంక్షలతో, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం(ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రక్షాబంధన్ ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వక్త యం. సూర్యనారాయణ మూర్తి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి హాజరయ్యారు. అక్కల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, సురేందర్ రెడ్డి, కృష్ణ చారి, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొని సోదర–సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా రాఖీలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ సోదర–సోదరీమణుల అనుబంధాన్ని మరింత బలపరచే పవిత్రమైన సందర్భమని, ఈ సంప్రదాయాన్ని తరతరాలకు అందించాలన్నారు. సమాజంలో పరస్పర గౌరవం, ప్రేమ, ఐక్యత పెంపొందించడంలో ఇటువంటి వేడుకలు కీలకమని పేర్కొన్నారు.



రక్షా భంధన్ కార్యక్రమంలో పాల్గొన్న అరెస్సెస్ ప్రతినిధులు..

# శ్రీ సత్యసాయి గ్రామోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహిద్దాం

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10)ః**
గ్రామ సేవయే రామసేవ అని చాటి చెప్పిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకల సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించబోయే శ్రీ సత్యసాయి గ్రామోత్సవం కార్యక్రమాలను ఎన్నుకున్న గ్రామాలలో విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ, రాష్ట్ర మెడికల్ సమన్వయ కర్త భాస్కర్ రావు అన్నారు. ఆదివారం రోజు కేరెల్లిలోని శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం యొక్క 25వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా 306 గ్రామాలలో ఆగస్టు 23 మరియు 24 తేదీలలో శ్రీ సత్యసాయి గ్రామ ఆనందోత్సవ సంబరాలను ఎన్నుకున్న గ్రామాలలో విజయవంతం చేయాలని సేవాదళ్ సభ్యులకు సూచించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు శ్రీ జగదీశ్వర్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ... శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం యొక్క సేవలు చుట్టుపక్కల అనేక గ్రామాలకు విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం జరిగిన కార్యక్రమాల వివరాలను ప్రధాన కార్యదర్శి ఎం. ప్రేమ్ కుమార్ వివరించారు. వచ్చే సంవత్సరానికి అనగా (2025–2026)కి సంబంధించి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.




# "ఆగస్టు 12లోపు రైతు భీమా నమోదు తప్పనిసరి" మాధవి లత

**రూ.5 లక్షల భద్రతా పథకం.. కీసర మండల రైతులకు తుది గడువు**

**కీసర,మేజర్ న్యూస్( ఆగస్టు 10):**
కీసర మండలంలోని రైతులు జాగ్రత్త! కొత్త పట్టా, పాస్‌బుక్ పొందినా ఇంకా రైతు భీమా చేయించుకోని వారు ఈ నెల 12వ తేదీ లోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వి. మాధవి లత స్పష్టం చేశారు. 11వ తేదీకి ముందుగానే నామినేషన్ ఫార్మ్ నింపి, రైతు ఆధార్ కార్డు, పాస్‌బుక్, నామినీ ఆధార్ కార్డు తీసుకుని మండల రైతు వేదికలోని వ్యవసాయ అధికారి కార్యాలయానికి స్వయంగా హాజరై సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. 18 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు గల రైతులకే ఈ పథకం వర్తిస్తుంది. రైతు మరణించినపుడు కుటుంబానికి 5 లక్షల పరిహారం అందించే రైతు భీమా పథకం ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మాధవి లత వివరించారు. ఇప్పటికే భీమా ఉన్నవారు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే రైతు వేదిక వద్దే చేయించుకోవచ్చని సూచించారు. "గడువు మించితే ప్రయోజనం దక్కదు.. కాబట్టి అర్హులైన ప్రతి రైతు తక్షణం నమోదు చేసుకోవాలి" అని మాధవి లత పిలుపునిచ్చారు.


*మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత*

# రాష్ట్ర నాయకత్వం వైపు అడుగులు

**- నర్సింగరావుకు శుభాకాంక్షల వెల్లువ**

**షామీర్పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):**
షామీర్పేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నర్సింగరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఉమ్మడి షామీర్పేట మండలంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, కీసర మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చిందం మహేందర్, జహార్ నగర్ కార్పొరేషన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పలుగుల రాజేశ్వర్ పటేల్, షామీర్పేట మండల సంఘ సభ్యులు పాల్గొని నర్సింగరావుకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పలువురు ఆకాంక్షించారు.



## మహాలక్ష్మినగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మినగర్ కాలనీలో గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుందన్న సమాచారంతో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం కాలనీని సందర్శించి సమస్యను తెలుసుకొని వెంటనే హైడ్రా అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించచేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా సూపర్‌వైజర్ సతీష్, కాలనీ అధ్యక్షులు యాదయ్య, రాజు, హరి, బిజెపి నాయకులు విష్ణువర్దన్, శంకరయ్య, ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం 11న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**కో ఆర్డినేషన్ కమిటి ఆఫ్ పెన్షనర్స్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించపోవడం వల్ల ఈనెల 11 వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కో ఆర్డినేషన్ కమిటి ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నాను జయప్రదం చేయాలని టిఎపిఆర్‌పిఎ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం జనప్రియ హోమ్స్ కాలనీ చింతల్‌కుంటలోజరిగిన సమావేశంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలలో నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించడం తప్ప మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదన్నారు. సమసయలు పరిష్కరించకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు అసంతృప్తితో ఉండి కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్‌కు పట్టం గట్టిన సంగతి రేవంత్‌రెడ్డి మర్చిపోద్దని ఈ విషయాలను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెల్లడానికి ఈనెల 11 వ తేదీ 11 గంటల నుండి కలిసి వచ్చే పెన్షనర్ల సంఘాలతో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఈ సందర్భంగా బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు యన్ సుదర్శన్‌రెడ్డి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.క్రిష్ణారావు, బిజెఎమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. భగవంతరెడ్డి, కోశాధికారి యస్ భాస్కర్‌రాజు, కార్యదర్శి కేశవరావు, కె. బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ళ అనుబంధం మరుపురానిది : వినయ్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధం మరుపురానిదని వికలాంగుల హక్కుల పోరాట పరిరక్షణ సమి తి మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ అన్నారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా వినయ్ చెల్లెళ్ళు విజ యలక్ష్మి, సంధ్యారాణి, ఉటిలా శ్రావణి, ఫరీన్, రజిత తదితరులు మల్కాజిగిరికి వచ్చి ఆయనకు స్వీట్స్ తిని పించి, రాఖీలు కట్టా రు. మా అన్నయ్య ఎల్ల వేళలా ఆయురారో గ్యాలతో సుఖసంతో షాలతో నిండు నూరేళ్లు జీవించాలని దీవించారు. కానుకలు ఏమి ఆశించకుండా రక్త సంబంధానికి విలువ ఇచ్చి జరుపుకునే అనురాగాల ఆత్మీయపండుగ రాఖి అన్నారు. ఈ సందర్భంగా వినయ్, తన చెల్లెళ్ళకు కానుకలు అందజేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

●పలువురు నేతలతో కలిసి పాల్గొన్న పట్నం. ●నూతన వదువరులను ఆశీర్వాదించిన చీఫ్ విఫ్.



**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 10)** తాండూరు పట్టణంతోపాటు నియోజకవర్గం ప్రాంతంలోని వివిధ చోట్ల ఆదివారం నాడు జరిగిన వివిధ శుభకార్యక్రమాలల్లో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డీ పాల్గొన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు,నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు.ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డీ పెండ్లి వేడుకలతో పాటు రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.పట్టణంలోని తులసి గార్డెన్,వినాయక కన్వీన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు.అలాగే రక్షాబంధన్ నేపత్యంలో పలువురు మహిళలు మహేందర్ రెడ్డీకి రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా మహిళ సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మహేందర్ రెడ్డీ వివిధ కార్యక్రమాలల్లో పాల్గొని బిజీబిజీగా గడిపారు. ఈ కార్యక్రమలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణం పురుషోత్తం రావు,డాక్టర్ సంపత్ కుమార్,నర్సిములు,గడ్డిల రవీందర్,మాజీ కౌన్సిలర్ శ్రీమతి పర్మిళ రవి,శేఖర్,భగవాన్, తదితరులు ఉన్నారు.

# కుంగ్ ఫూ కరాటే పోటీల్లో విద్యార్థినిల ప్రతిభ




**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):** కుంగ్ ఫూ కరాటే పోటీల్లో కొడంగల్ కస్తూర్భాగాంధీ విద్యార్థినిలు సత్తా చాటారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన కుంగ్ ఫూ కరాటే పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో కొడంగల్ కస్తూర్భాగాంధీ కళాశాలకు చెందిన రాధిక అండర్-16 విభాగంలో బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ ఎండీ.కరీం తెలిపారు. అదే విధంగా అండర్-15 విభాగంలో పదో తరగతి విద్యార్థినిలు శివనీల, బంగారు పతకం సాధించగా వైట్ బెల్టు విభాగంలో జ్యోతి, నవ్యశ్రీ, అక్షిత, శిరీష బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థినిలు కుంగ్ ఫూ నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణతో పాటు శారీరక ధారుఢ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణకు దోహదపడుతుం దన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలను కస్తూర్భాగాంధీ ప్రత్యేకాధికారిణి స్రవంతి అభినందించారు.

## అంబురామేశ్వర దేవాలయం వద్ద

# భక్తులకు అన్నధానం

– శ్రావణ మాసం నుండి ప్రారంభం



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 10)ః** పెద్దేముల్ మండల తట్టెపల్లి అంబురామేశ్వర దేవాలయం వద్ద శ్రావణ మాసం ప్రారంభం నుండి భక్తులకు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటి చైర్మన్ ఉడుముల వెంకటేశం, కార్యదర్శి సంజీవ్‌లు తెలియచేశారు.సోమవారం దేవాలయంకు వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలతో పాటు అన్నధానం చేయడం జరిగిందన్నారు.

కర్ణాటక సరిహద్దు ...చుట్టు దట్టమైన అడవి ...అహ్లాదకరమైన వాతావరణం... సకల జనుల కోరిక తీరుస్తూ వారి కొంగు బంగారమై పూజలు అందుకుంటున్న కొలువైన అంబురామేశ్వరుడు. శ్రావణ మాసం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అక్కడ శ్రావణ మాసం నెల రోజులు పాటు భజన కార్యక్రమాలు కూడ కొనసాగుతాయి.శ్రావణ మాసం చివరి సోమవారం పెద్ద ఎత్తున జాతర కార్యక్రమాలు జరుగుతాయి. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్ర భక్తులతో పాటు కర్ణాటక రాష్ట్ర శాదీపూర్, కుంచారం సేడేం ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని ప్రత్యేక పూజలు చేస్తారు.పెద్దేముల్ మండల కేంద్రానికి సుమారు 18 కిలో మీటర్ల దూరంలో తాండూరు- జహీరాబాద్ మార్గం, కర్ణాటక సరిహద్దుకు నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉంటుంది.పెద్దేముల్ మండల తట్టెపల్లి శివారుల్లో ఉన్న అంబురామేశ్వర దేవాలయాన్ని త్రేతాయుగంలో స్థాపించినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు.నాడు శ్రీ రామ చంద్రుడు అటవి మార్గంలో వెళుతుండగా చీకటి పడటంతో ఇక్కడ సేద తీరాడు.దాహం వేయడంతో ఉన్న బాణంతో గంగను పైకి తెప్పించాబు.అక్కడే లింగాన్ని ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు.అందుకే దానిని అంబురామేశ్వర దేవాలయంగా పేరు వచ్చినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు.దేవాలయం పక్కన పులి గృహం కూడ ఉంది.గతంలో మునులు, మహర్షులు భజన కీర్తనలు చేసేదని చెబుతున్నారు. .దేవాలయం పక్కన నీరు కొండల నుండి నిరంతంగా పారుతుంది.శ్రాణ మాసం నెల రోజుల పాటు ఇక్కడ భజనలతో పాటు వచ్చిన భక్తులకు అన్నధాన కార్యక్రమాలు కూడ జరుగుతాయి. సోమవారం, శనివారం లింగంకు పురోహితులచే ప్రత్యేక పూజలు జరుగుతాయి.

# సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

● మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న కేఎల్ఆర్

**కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 10):** ఆనార్యోగంతో బాధపడుతు మెరుగైన చికిత్సకై ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసకోవాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కందుకూరు గ్రామాని కి చెంది సురసాని సురసాని స్వాతి, మానుక భాగ్యమ్మలు అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన చికిత్సపొంది సీఎం రిలీఫ్ పండ్‌కు దర ఖాస్తు చేయగా చెరో 60 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కులను ఆదివారం మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డితో కలిసి లబ్దిదారులకు అందించారు. సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యాన్ని కాపాడేందకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్దంగా ఉందని తెలిపారు. ఆరోగ్యం పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్, నాయకులు సోలిపేట అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో డ్రైనేజీ పనులు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):** జల్ పల్లి మున్సిపాలిటిలో అధికారులు ట్యాక్స్ లు వసూలు చేస్తున్నారు కానీ, కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని మజ్లిస్ పార్టీ నాయకుడు డా ముస్తఫా సుఫియాని ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని అలైన్ కాలనీలో గత కొన్ని నెలలుగా స్థానికులు డ్రైనేజ్ లలో మట్టి పేరుకోపోయిందని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, మురుగు నీరు రోడ్డు పై పారడంతో ప్రజలు అనారోగ్యలపలువుతున్నారనీ చెప్పిన, పట్టించుకోక పోవడంతో స్థానికులు ఆదివారం డ్రైనేజీ క్లీనింగ్ పనులను కాలనీవాసులు సొంత డబ్బుతో క్లీన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ముస్తఫా సూఫియాని మాట్లాడుతూ. కాలనీలలో మున్సిపల్ అధికారులు కనీసం ఇలాంటి చిన్నచిన్న పనులు చేయించకపోతే మున్సిపల్ అధికారులు మరి ఉన్నది ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. అధికారులు ఇలాంటి సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.

# ఘనంగా ఏర్పుల కుమార్ జన్మదిన వేడుకలు



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 10)ః** మణికొండ మున్సిపల్ నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్ జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని నాయకులు రామక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధొళు శ్రీరాములు, పార్టీ నాయకులు శ్రవణ్‌కుమార్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.